జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం- ప్రజల కోసం

నల్లగొండ- సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

శుక్రవారం | 23 | ఫిబ్రవరి | 2024 పేజీలు: 7

## మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిసిన జైళ్లశాఖ డీజీ డా.సౌమ్యమిశ్రా



నల్లగొండ పిబ్రవరి 22(ప్రజాజ్యోతి): నల్గొండ పట్టణం, మన్నెంచెలకలో ఏర్పాటు చేయతలపెట్టిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి జైళ్లశాఖ కు చెందిన స్థలాన్ని ఇవ్వాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన విజ్ఞప్తికి జైళ్ల శాఖ అంగీకారం తెలిపింది. ఇవ్వాల సచివాలయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిసిన రాష్ట్ర జైళ్ల శాఖ డీజీ డా. సౌమ్య మిశ్రా పీహెచ్ సీ ఏర్పాటుకు కావల్సిన స్థలానికి సంబంధించిన అంశాలపై మంత్రితో చర్చించారు. నల్గొండ కలెక్టర్ తో సమావేశం ఏర్పాటు చేసి స్థలాన్ని ప్రభుత్వానికి అందజేస్తామని మంత్రికి వివరించారు. ఈ సమావేశంలో జైళ్లశాఖ డీఐజీ డా. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ ప్రాజెక్టును సందర్శించిన కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు



నిడమనూరు, ఫిబ్రవరి 22(ప్రజాజ్యోతి):రెండు తెలుగు రాష్ట్రాల నడుమ జల వివాదం మరోసారి రాజుకుంది. నాగార్జునసాగర్ డ్యామ్‌కు మరమ్మతు పనులను తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించింది.వర్షాకాలం సమీపిస్తుండటంతో ఇప్పుడు డ్యామ్‌కు మరమ్మతులు చేపట్టడం ఏంటని ఏపీ ప్రభుత్వం తీవ్ర అభ్యంతరం తెలిపింది.సాగర్ డ్యామ్ మరమ్మతుల పనులను పర్యవేక్షించడానికి కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు సూపరింటెండెంట్ ఇంజనీర్ వరలక్ష్మి, అధికారుల బృందం గురువారం నాగార్జున సాగర్ చేరుకున్నారు. ప్రతి ఏడాది వర్షాకాలం కంటే ముందస్తుగా డ్యాం మరమ్మతుల పనులను తెలంగాణ ప్రభుత్వం చేపట్టేది. కానీ ఈ ఏడాది మాత్రం ఆంధ్ర, తెలంగాణ మధ్య నెలకొన్న జలవివాదం కారణంగా ఏపీ ఇరిగేషన్ అధికారులు ఏపీ వైపు కుడి కాలువకు సంబంధించిన ఒక గేటు గతంలో కొట్టుకుపోగా.. ఆ గేటుతో పాటు 8 గేట్లను తెలంగాణ ప్రభుత్వం నూతన మరమ్మతులు చేపట్టింది. ఆ గేట్ల పైన బీటీ రోడ్ల మరమ్మతులు, ఇతర పనులను చేయాల్సి ఉంది. ఇక గేట్లు ఉండే క్రేన్‌కు సంబంధించిన పట్టాల పనులు కూడా పూర్తవ్వాల్సి ఉండగా దీనిపై అభ్యంతరం తెలుపుతూ ఫిబ్రవరి 16వ తేదీన కృష్ణా బోర్డుకు ఏపీ సర్కారు లేఖ రాసింది. 2014 రాష్ట్ర పునర్వ్యవస్థీకరణ అనంతరం శ్రీశైలం డ్యామ్ నిర్వహణ బాధ్యతలను ఆంధ్రప్రదేశ్, నాగార్జున సాగర్ బాధ్యతలను తెలంగాణ నిర్వహిస్తోంది. వర్షాకాలానికి ముందే సాగర్ మరమ్మతులు పూర్తిచేయడానికి వీలుగా తెలంగాణ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

డ్యామ్ మరమ్మతుల పనులు జరుగుతుండగా.. ఓ దశలో సీఆర్‌పీఎఫ్ అడ్డుకోగా.. మరోవైపు లేఖలతో



# కేంద్రంలో మూడోసారి బీజేపీదే అధికారం

### ఎమ్మెల్యే కాటేపల్లి వెంకట రమణారెడ్డి

సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 22, (ప్రజాజ్యోతి) : కేంద్రంలో మూడోసారి ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో బిజెపి ప్రభుత్వమే ఏర్పడబోతుందని బిజెపి ఎమ్మెల్యే కాటేపల్లి వెంకట రమణారెడ్డి అన్నారు. రాష్ట్రంలో బిజెపి చేపట్టిన విజయసంకల్పయాత్ర లో భాగంగా గురువారం సంస్థాన్ నారాయణపురం మండలం లోని పలు గ్రామాలలో సాగింది. యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో ప్రారంభమైన ఈ యాత్ర గురువారం మునుగోడు మండల కేంద్రానికి చేరుకుంటున్నది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రజలు బిజెపిని కోరుకుంటున్నారని తెలిపారు. మోడీ నాయకత్వంలో భారతదేశం పేరు ప్రఖ్యాతలు ప్రపంచవ్యాప్తంగా మారుమోగుతున్నాయన్నారు. దేశాభివృద్ధి కోసం మోడీ ఎనలేని కృషి చేస్తున్నట్లు తెలిపారు. అందుకే ప్రజలంతా మోడీ వెంటనే ఉన్నారని కొన్ని ఎడారు. తెలంగాణలో అత్యధిక పార్లమెంటు స్థానాలను బిజెపి గెలుస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు గొంగిడి మనోహర్ రెడ్డి, మాజీ పార్లమెంటు సభ్యుడు బూర నర్సయ్య గౌడ్, నాయకులు దోనూరి వీరారెడ్డి, సురపల్లి శివాజీ, నందగిరి జగత్ కుమార్, వెంకటాచారి, ఇంద్రసేనారెడ్డి, యాదగిరి, జంగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## షాదీ ముబారక్ చెక్కులను పంపిణి చేసిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

భువనగిరి ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి): భువనగిరి పట్టణంలో ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో భువనగిరి పట్టణానికి చెందిన 26,మంది లబ్ధిదారులకు షాదీముబార్ చెక్కులను భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పంపిణి చేయడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముస్లిం మైనారిటీ లకు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని ప్రతి నిరుపేద ముస్లిం మైనారిటీ లకు ప్రభుత్వం నుండి సంక్షేమ ఫలాలు అందజేయాలనీ సీఎం రేవంత్ రెడ్డి చెప్పారని ఆయన సారథ్యంలో అందరికి లబ్ది చేకూర్చే విధంగా చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమం లో మైనారిటీ నాయకులు ఎండీ రషీద్.ఎండీ మజర్ అక్తర్.అతహర్ తదితరులు పాల్గొన్నారు.



## ఫర్టిలైజర్ దుకాణాలపై తనిఖీలు వుండవా...?

### నకిలీ మందులతో నలిగిపోతున్న రైతులు





# జిల్లా సదస్సు కరపత్రాల ఆవిష్కరణ..

నడిగూడెం, ఫిబ్రవరి 22, ప్రజా జ్యోతి: ఈ నెల 27న సూర్యాపేటలో జరిగే తెలంగాణ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ జిల్లా సదస్సును విజయవంతం చేయాలని టిఎస్ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బాణాల అబ్రహం అన్నారు. గురువారం మండల కేంద్రంలో సదస్సు కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ

తెలంగాణ రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మేడి పాపన్న మాదిగ వర్కింగ్ ప్రెసిడెంట్ చింతాబాబు మాదిగ ల నాయకత్వంలో యస్ సి ల ఏబిసిడిలు వర్గీకరణ సాధించేంత వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామన్నారు. సూర్యాపేటలో జరిగే జిల్లా సదస్సులో నూతన జిల్లా కమిటీని ఎన్నుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ అధ్యక్షుడు బందారు గురవయ్య, మాదిగ, నగెల్లి నాగరాజు మాదిగ , వడకొప్పుల కలింగరావు, వీరమల్లు, కందుకూరి మధు మాదిగ గోపలదాసు సందీప్ మాదిగ బందారు శ్రీను మాదిగ బందారు వెంకటేశ్వర్లు బందారు నాగరాజు మాదిగ లు పాల్గొన్నారు...

# ఎస్టియుటిఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం



పెన్ పహాడ్ మండలం ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి): పెన్ పహాడ్ మండలం లోని జడ్పీహెచ్ఎస్ చీదేళ్లలో ఎస్ టి యు టి ఎస్ సభ్యత్వ నమోదు కార్యక్రమం జిల్లా అధ్యక్ష ఓరుగంటి నాగేశ్వరరావు అధ్యక్షతన చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులుగా ఎస్కే మంజూరు, ప్రధాన కార్యదర్శిగా కే శ్రీనివాస చారిని నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భం గా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఉపాధ్యా యసంఘాలన్నిటికీ మాతృ సంఘమైన ఎస్ టి యు ఉపాధ్యాయుల సమస్యల సాధనకై పోరాడే ఏకైక సంఘం అని తెలిపారు పెండింగ్ లో ఉన్న మూడు డీఏలను వెంటనే విడుదల చేయాలని బదిలీలను ప్రమోషన్లను చేపట్టాలని సిపిఎస్ రద్దుకై కమిటీ వేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బంధం వెంకటేశ్వర్లు, మాజీ జిల్లా అధ్యక్షుడు అంజన్ రెడ్డి, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# నాగార్జునసాగర్ ప్రాజెక్టును సందర్శించిన కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు

మొదటి పేజీ తరువాయి...

ఏపీ అభ్యంతరాలు తెలిపింది. దాంతో కృష్ణా బోర్డు అనుమతితో ఇటీవలే పనుల్లో కదలిక వచ్చింది. ఏపీ అభ్యంతరాల నేపథ్యంలో కృష్ణా బోర్డు రంగం లోకి దిగి ఈ పనులను ఎటువంటి అభ్యంతరాలు లేకుండా చేపట్టడానికి ఆదేశాలు జారీ చేసింది. మరమ్మతుల పురోగతిని, సాగర్ డ్యామ్ పూర్తి వివరాలను సాగర్ ప్రధాన డ్యాం, ప్రధాన జలవిద్యుత్ కేంద్రం, రేడియల్ క్రస్ట్‌గేట్లను, గ్యాలరీలను, టెలిమెట్రీ లతో పాటు స్పిల్‌వేను పరిశీలించారు. ప్రాజెక్టుకు వస్తున్న ఇన్‌ఫ్లో, ఔట్‌ఫ్లో తదితర విషయాలను ప్రాజెక్టు అధికారులను అడిగి తెలుసుకున్నారు. గురువారం రాత్రి సాగర్ హిల్‌కాలనీలోని అతిథిగృహంలో బసచేసి శుక్రవారం నాగార్జున సాగర్ ప్రాజెక్టు సందర్శనకు



వెళ్లనున్నారు.

### డ్యాం భద్రతపై కేఆర్ ఎంబి సభ్యులు ఆరా

నాగార్జున సాగర్ ప్రాజెక్టు కేంద్ర దళాల ఆధీనంలో సాగర్ ప్రధాన డ్యాంపై సీఆర్‌పీఎఫ్ బలగాల భద్రత కొనసాగుతోంది. కంట్రోల్ రూం వద్ద కూడా సీఆర్‌పీఎఫ్ బలగాలే పహారా కాస్తున్నాయి. తెలంగాణ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్, బలగాలు కేవలం ఎడమ ఎర్త్ డ్యాం, గ్యాలరీలు, ఎడమ కాల్వ, ప్రధాన జలవిద్యుత్ కేంద్రాల వద్ద పహారా కాస్తున్నాయి.

### నాగార్జునసాగర్ ప్రాజెక్టును సందర్శించిన కృష్ణారివర్ మేనేజ్‌మెంట్ బోర్డ్

రెండు రోజుల పాటు నాగార్జున సాగర్ డ్యాం పై చేపట్టనున్న మరమ్మతు పనులను కేఆర్‌ఎంబీ అధికారులు పరిశీలించనున్నారు. వీరితో పాటు కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు టీం, తెలంగాణ నీటిపారుదల శాఖ ఎస్ఈ నాగేశ్వరరావు, ఈఈ మల్లికార్జున, డీఈ శ్రీనివాస్ రావు, ఏఈ కృష్ణయ్య, సీఆర్పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్, నాగార్జున సాగర్ స్పెషల్ ప్రొటెక్షన్ ఫోర్స్, అసిస్టెంట్ కమాండెంట్, ఇరిగేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫర్టిలైజర్ దుకాణాలపై తనిఖీలు వుండవా...?

### నకిలీ మందులతో నలిగిపోతున్న రైతులు

మఠంపల్లి ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి : మఠంపల్లి మండల కేంద్రంలో ఉన్న ఫర్టిలైజర్ దుకాణాల్లో నకిలీ మందులపై వ్యవసాయ అధికారులు తనిఖీలు నిర్వహించడం ఎప్పుడోనని రైతులు, ప్రజలు వాపోతున్నారు. ఇప్పుడు ఉన్న యాసంగి సీజన్ దృష్ట్యా రైతులు నాటుతున్న వరి,పత్తి,మిర్చి,ఇతర పంటలపై మండల కేంద్రంతోపాటు, మండలంలోని గ్రామాల్లో ఉన్న ఫర్టిలైజర్ నిర్వాహకులు అమ్మే మందులు,నకిలీ మందు విక్రయిస్తున్నారా...? నాణ్యమైన విత్తనాలు విక్రయిస్తున్నారా...? అని తనిఖీలు చేయాల్సిన వ్యవసాయ అధికారుల పర్యవేక్షణ కరువైందని ప్రజలు




ఆరోపిస్తున్నారు. ఫర్టిలైజర్ దుకాణాల్లో వారు విక్రయించే యూరియా,విత్తనాలు,గడ్డి మందులు,పురుగుల మందులు తదితర వాటిపై మరియు రైతులకు అమ్ముతున్న వాటి బిల్లులను, రిజిస్టర్ మెయింటెనెన్స్ లను పరిశీలించే బాధ్యత వ్యవసాయ అధికారులదేనని రైతులు,ప్రజలు గుర్తుచేశారు. కావున సంబంధిత వ్యవసాయ అధికారులు మండల కేంద్రంతోపాటు పలు గ్రామాల్లో ఉన్న అన్ని ఫర్టిలైజర్ దుకాణాల్లో తనిఖీలు నిర్వహించాలని రైతులు, ప్రజలు కోరుతున్నారు. మండల కేంద్రంలోని నకిలీ మందుల అమ్మకం పై విషయం బయటకు వచ్చిన, అధికారుల దృష్టి కి వెళ్ళిన ఇంత వరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో పలు అనుమానాలు దారితీస్తున్నాయి. ఫర్టిలైజర్ షాప్ యజమానులకు ప్రభుత్వ అధికారులకు రావాల్సిన ఒప్పందాలు జరుగుతున్నాయేమో అని మండల కేంద్రంలోని ప్రజలు అనుమాన వ్యక్తం చేస్తున్నారు.

# అంగన్‌వాడి కేంద్రాలు సక్రమంగా అమలు జరగాలి

### జడ్పీ సీఈవో వి వి అప్పారావు

మోతె ఫిబ్రవరి 22( ప్రజా జ్యోతి ): కోదాడ మోతె ప్రతి గ్రామం లో పసి పిల్లలకు కేంద్రం గా ఉండే అంగన్ వాడి కేంద్రాలు సక్రమంగా నిర్వహించాలని జడ్పీ సీఈవో వి వి అప్పారావు అన్నారు గురువారం మండల కేంద్రం లోని అంగన్వాడీ కేంద్రం సి సీ రోడ్లు పనులు ఉపాధి హామీ పథకంలో చేపట్టిన పిడర్ ఛానల్ పనులు సందర్శించి న అనంతరం యం పి డి ఓ కార్యాలయం లో ఆయన విలేకులతో మాట్లాడారు ప్రతి ఒక్కరు ప్రతి గ్రామం లో అంగన్వాడీ కేంద్రం లో పిల్లల ఎదుగుదల తో పాటు



పరిసరాల పరిశుభ్రత పిల్లల ఆరోగ్యం త్రాగు నీటి కొరత లేకుండా విద్యుత్ సౌకర్యం పిల్లల కు అవసరమయ్యే ప్రతి అవసరం గుర్తించి సమకూర్చి పిల్లల ఎదుగుదల సరిగ్గా ఉండే విధంగా చూసుకోవాలని పసి పిల్లలు దేశ సంపదగా చూడాలని కోరారు ఇప్పటి వరకు అంగన్వాడీ కేంద్రం లో త్రాగు నీటి టాయ్ లెట్స్ సౌకర్యాలు వెంటనే కల్పించాలని యం పి డి ఓ ను ఆదేశించారు నాలుగు రోజుల లో సౌకర్యం కల్పిస్తామని యం పి డి ఓ హరి సింగ్ తెలిపారు సి సీ రోడ్లు పనులు క్వాలిటీ తో చేయాలని సిమెంట్ తక్కువ కాకుండా చూడాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి టి సీతారాం యం పి డి ఓ హరిసింగ్ సుపరిండెంట్ వెంకటచారి ఏ పి ఓ నాగేష్ కార్యదర్శి కె కల్పన ఈ సి శ్రీ హరి అంగన్వాడీ టీచర్ డి పద్మ తదితరులు పాల్గొన్నారు

# అధికారుల క్షేమం కోసం ప్రార్థిస్తున్నాం

**మండల పాస్టర్స్ సంఘం**





మునగాల, ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి):–దేశ క్షేమం కోసం, మండల అధికారుల క్షేమం కోసం అను నిత్యం ప్రార్థిస్తున్నామని మునగాల మండల పాస్టర్స్ ఫెలోషిప్ సభ్యులు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఆంజనేయులును, మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డిని,సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ అంజిరెడ్డిని బొకే, శాలువాతో ఘనంగా సత్కరించారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర క్యాబినెట్ బిషప్, ఉమ్మడి నల్గొండ జిల్లా సీనియర్ పాస్టర్ జె. సుదర్శనం మాట్లాడుతూ, దేశంలోని అధికారుల, ప్రజల క్షేమం కోసం నిరంతరం ప్రార్థిస్తూ, ప్రతి ఒక్కరు సన్మార్గంలో నడవాలని హితువు పలికారు. మండలంలోని పాస్టర్లు అందరూ కలిసి మండల అధికారులు నాయకులు ప్రజల క్షేమం కోసం అనుదినం ప్రార్థిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా మండల పాస్టర్లకు తహసిల్దార్ ఆంజనేయులు, మునగాల సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్సై అంజిరెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ ఫెలోషిప్ జిల్లా యూత్ కన్వీనర్ జె.జె.సామ్యూల్ సన్, కోదాడ నియోజకవర్గ ఉపాధ్యక్షులు జె. లూకా, కోదాడ నియోజకవర్గ కోర్ కమిటీ సభ్యులు ఆర్. ప్రకాష్, మండల అధ్యక్షులు సీ.హెచ్ ఆదాము, కోశాధికారి కె. జాషువారాజు, వసంత్ కుమార్, మహేష్ పాల్, ఒబద్యా, అబ్రహాం రాజు, మండల సామాజిక కార్యకర్త గంధం సైదులు తదితరులు పాల్గొన్నారు.

## లారీ బైకు ఢీకొని ఓ మహిళ మృతి

**శుభకార్యానికి వెళ్ళొస్తూ అనంత లోకాలకు**



కోదాడ టౌన్ ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి : లారీ బైకు ఢీకొని ఓ మహిళ మృతి చెందిన సంఘటన కోదాడ మండలం పోలీస్ స్టేషన్ పరిధిలోని కోమర బండ 65వ నెంబర్ జాతీయ రహదారిపై గురువారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పల్నాడు జిల్లా గురజాల గ్రామానికి చెందిన యాగంటి లక్ష్మి (55) తన భర్తతో కలిసి సూర్యాపేటలో ఓ శుభకార్యానికి హాజరై తిరిగి తన స్వగ్రామం వెళ్తున్న క్రమంలో మార్గమధ్యంలోని కొమరబండ వద్ద జాతీయ రహదారి పై వెనక నుండి లారీ ఢీకొట్టడంతో లక్ష్మీ అక్కడకక్కడే మృతి చెందింది. మృతురాలి కుమారుడు శ్రీనివాసరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు రూరల్ ఎస్సై అనిల్ రెడ్డి తెలిపారు.

## ఏసీపీ ని మర్యాదపూర్వకంగా కలిసిన పల్చం సత్యం

చౌటుప్పల్ ఫిబ్రవరి 22(ప్రజాజ్యోతి) :చౌటుప్పల్ అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్(ఏసీపీ) గా బాధ్యతలు చేపట్టిన పి.మధుసూదన్ రెడ్డి ని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ డిసిసి కార్యదర్శి పల్చం సత్యం ముదిరాజ్ మర్యాద పూర్వకంగా కలిశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమం లో ఎస్కే జానీ బాబు, ఆవుల యేసు,లందగిరి బీమయ్య,షామాకురా రాజయ్య, గట్టు వెంకటేష్,కరీం,ఎండి ఏజాష్ పాషా తదితరులు పాల్గొన్నారు.



## కోదాడ పట్టణంలో వాణిశ్రీ హాస్పటల్ ప్రారంభం



కోదాడ టౌన్ ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి ) సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలోని కళ్యాణ చక్రవర్తి లాడ్జి పక్కన వాణిశ్రీ హాస్పిటల్ ప్రారంభోత్సవం జరిగింది. డాక్టర్ జాస్తి. సుబ్బారావు ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ, పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలి అని ప్రముఖ వైద్యులు డాక్టర్ సుబ్బారావు అన్నారు. పేదలకు తక్కువ ఖర్చులో నాణ్యమైన వైద్యం అందించాలని ఆయన కోరారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ,పేషెంట్లు హాస్పటల్ అంటే భయం లేకుండా ఉండేటట్టు సేవలు అందించాలని అన్నారు.ఈ సందర్భంగా వాణిశ్రీ ఆసుపత్రి డాక్టర్ ఎస్ మహేష్ ని అభినందించారు. అనంతరం డాక్టర్ సుబ్బారావుని ఆసుపత్రి యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రమోహన్, డాక్టర్ రాజేష్, డాక్టర్ యశ్వంత్ కుమార్, కుటుంబ సభ్యులు నాగమల్లేశ్వరరావు, వాణిశ్రీ, లహరి, మధు, మణి , బంధుమిత్రులు, స్నేహితులు పాల్గొన్నారు.

## ప్రతి ఒక్కరూ చెన్నకేశవ స్వామి అనుగ్రహం పొందాలి

**ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి**




కొండ మల్లేపల్లి ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి): ప్రతి ఒక్కరూ చెన్నకేశవ స్వామి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.గురువారం కొండమల్లెపల్లి మండలం చెన్నారం గ్రామంలో చెన్నకేశవ స్వామి కల్యాణోత్సవం సందర్భంగా శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో మాజీ శాసన సభ్యులు రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని అయన తెలిపారు.ప్రతి ఒక్కరు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని అయన అన్నారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గారిని ఆలయ కమిటీ సభ్యులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కుంభం శ్రీనివాస్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం అధ్యక్షుడు రమావత్ తూలిసిరం,మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి,రమావత్ దిప్ల,నేనావత్ భద్రు,రమేష్,బొడ్డుపల్లి కృష్ణ,వెంకటేష్,విశ్వనాథం, పరిపూర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లేపల్లిశోభన్ బాబును సన్మానించిన సిపిఎం నాయకులు



మునగాల ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి): మునగాల మండల పరిధిలో తాడువాయి గ్రామానికి చెందిన జిల్లేపల్లి వెంకటయ్య – మైసమ్మ ల కుమారుడు జిల్లేపల్లి శోభన్ బాబు ఇటీవల వెలువడిన గురుకుల కళాశాల ఫలితాలలో తెలంగాణ రాష్ట్రంలోని రెండో ర్యాంకు సాధించిన జిల్లెపల్లి శోభన్ బాబుని సిపిఎం పార్టీ తాడువాయి గ్రామ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం పార్టీ శాఖ కార్యదర్శి జిల్లేపల్లి శ్రీనివాస్, సీనియర్ నాయకులు మాతంగి పుల్లయ్య, కోలిశెట్టి నాగయ్య, మాతంగి విజయ్, కోట (లడ్డు) వెంకన్న ,మాతంగి ఆంజనేయులు ,జిల్లేపల్లి భాస్కర్ ,కోట మంగయ్య, జిల్లేపల్లి ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక చేయూత



నాంపల్లి, ఫిబ్రవరి, 22 (ప్రజాజ్యోతి): మండలంలోని తుమ్మలపల్లి గ్రామానికి చెందిన సన్నాయిల సత్యనారాయణ గురువారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న నాంపల్లి జడ్పీటీసి ఏవీ రెడ్డి మృతుని పార్థివ దేహానికి పూలమాలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, మనోధైర్యం కల్పించారు. అలాగే మృతుని కుటుంబ సభ్యులకు రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో వారి వెంట కిరణ్, హరి, శ్రీధర్, వెంకటయ్య, మహేష్, ఆంజనేయులు, తదితరులు ఉన్నారు.

## నిరుపేద క్రీడాకారుడుకి ఆర్థిక సహాయం చేసిన శుభోదయ యువజన సంఘం అధ్యక్షుడు గాదె జయభారత్ రెడ్డి

మఠంపల్లి ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి: మఠంపల్లి మండలం బిల్యానాయక్ తండా గ్రామానికి చెందిన బానోతు సతీష్ తండ్రి వెంకటరామ్ నాయక్ రాష్ట్ర స్థాయి నేషనల్ మీట్ క్రికెట్ పోటీలకు ఎంపిక కావటం జరిగింది.క్రీడల్లో రాణించాలని ఉత్సాహం ఉన్న వారి ఆర్థిక పరిస్థితులు బాగాలేవు అని తెలుసుకున్న శుభోదయ యువజన సంఘం అధ్యక్షులు గాదె జయభరత్ రెడ్డి వారికి ఆర్థిక సహాయం చేశారు. అనంతరం జయ భరత్ రెడ్డి మాట్లాడుతూ పై స్థాయి క్రీడల్లో గెలిచి తల్లిదండ్రులకు మండలానికి మంచి పేరు తేవాలని కోరారు.అదేవిధంగా మఠంపల్లిలోనీ విద్యార్థులకు క్రీడాకారులకు మరియు పేద ప్రజలకు ఏ విధమైన సహాయం కావాలి అన్న అండగా ఉంటానని తెలియచేశారు.



## ఈనెల 29న జరిగే ఎంజీఎస్ వైట్ సిమెంట్ ప్రజాభిప్రాయ సేకరణను నిలిపివేయండి

**దళిత నాయకులు రెడపంగు వెంకటేశ్వర్లు**

మఠంపల్లి ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి : మఠంపల్లి మండలం పెదవీడు గ్రామ రెవెన్యూ పరిధిలో ఈనెల 29న ఎన్జీఎస్ వైట్ సిమెంట్ పేరిట ప్రజాభిప్రాయ సేకరణ పిలిపివేయాలని స్థానిక తహసిల్దార్ మంగాకు ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు వెంకటేశ్వర్లు వినతి పత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే నంబర్ 540 ఎన్జీఎస్ వైట్ సిమెంట్ సిమెంట్ పై హైకోర్టులో కేసు పెండింగ్లో ఉన్నందున ఈ విషయంపై స్థానిక తాసిల్దార్,ఆర్డీవో, జిల్లా కలెక్టర్ కూడా వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో రెడపంగు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.




# రైతులపై కాల్పులు బాధాకరం

సిపిఎం మండల కార్యదర్శి షేక్ యాకుబ్



గరిడేపల్లి ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి): దేశ రాజధాని ఢిల్లీలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న రైతులపై కేంద్ర ప్రభుత్వ కాల్పులకు తెగబడటం బాధాకరం అని సిపిఎం మండల కార్యదర్శి యస్ కే యాకుబ్ అన్నారు. గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖనౌరీ సరిహద్దు సమీపంలో హర్యానా పోలీసుల చర్యలో మరణించిన 24 ఏళ్ల రైతు శుభ్ కరణ్ సింగ్ మృతికి తమ పార్టీ తరుపున సంతాపం వ్యక్తం చేస్తున్నామని అన్నారు.పోలీసుల రబ్బర్ బుల్లెట్ కాల్పులలో తీవ్రంగా గాయపడిన శుభ్ కరణ్ సింగ్ పాటియాలాలోని ప్రభుత్వ రాజేంద్ర ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించాడని, పోలీసుల చర్యకు అతని మరణం ఫలితం అని అన్నారు. ఇప్పటివరకు ఆందోళన చేస్తున్న వారిలో ఇద్దరు రైతులు గుండెపోటుతో మరణించారని అన్నారు.రైతు అనుకూలం' అని చెప్పుకుంటూనే మోదీ ప్రభుత్వం పాలనలోని క్రూరత్వాన్ని బయటపెట్టిందని అన్నారు.హర్యానాలోని మనోహర్ లాల్ ఖట్టర్ నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం నిరసన తెలిపిన రైతులను,ఢిల్లీ వైపు కవాతు చేస్తున్న రైతులను,శత్రు సైనికుల వలె చూడడం సరైన పద్ధతి కాదని అన్నారు.

హర్యానా, కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాల అనాగరిక హింసకు వ్యతిరేకంగా నిరసనలు నిర్వహించాలని, బీజేపీ మేడలు వంచే దాక తమ పార్టీ నిద్ర పోయేది లేదని అన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బొడ్రాయి ప్రతిష్ట

చిలుకూరు మండలం కొమ్ముబండ తండాలో బొడ్రాయి ప్రతిష్ఠా సందర్భంగా పూజలు చేస్తున్న గ్రామస్తులు

చిలుకూరు : ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి): మండలంలోని కొమ్ముబండ తండా గ్రామంలో గురువారం నూతన బొడ్రాయి ప్రతిష్ఠా కార్యక్రమమును గ్రామస్తులు ఐక్యంగా ఘనంగా నిర్వహించారు. ఈ సంధ్బంగా దేవాలయాల వద్ద ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమంతో బంధుమిత్రులతో గ్రామం కోలాహలంగా మారింది. వేల మంది భక్తులు ఈ పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూజ ప్రతినిదులు, వివిధ పార్టీల నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగులు పనితీరు మెరుగుపరుచుకోవాలి

రేషన్ డీలర్లు, రైస్ మిల్ యజమానులు ప్రభుత్వ నిబంధనలను పాటించాలి

ప్రభుత్వ పాఠశాలల్లో అంగన్వాడీల్లో ప్రతినెల తనిఖీలు.. ఆర్డీవో సూర్యనారాయణ



కోదాడ టౌన్ ఫిబ్రవరి 22 ( ప్రజా జ్యోతి): ఉద్యోగులు, ఉపాధ్యాయులు పనితీరు మెరుగుపరచుకోవాలని కోదాడ ఆర్డీఓ సూర్యనారాయణ సూచించారు. గురువారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చిలుకూరు మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శ్రీరంగపురం అంగన్వాడి సెంటర్ ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్ లను, తరగతి గదుల్లో ఉపాధ్యాయుల బోధనను మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం కోమర బండలోని రైస్ మిల్లును , కోదాడ పట్టణంలోని పదవ నెంబర్ రేషన్ షాపును తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్ ప్రకారం బియ్యం నిల్వలను పరిశీలించారు. రేషన్ డీలర్లు, రైస్ మిల్ యజమానులు నిబంధనలను పాటించాలని లేనిపక్షంలో చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై డిటి రామిరెడ్డి ,సిసి విక్రమ్ తదితరులు ఉన్నారు.





## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో తొలి విద్యాశాఖ మంత్రి మౌలానా ఆజాద్ వర్ధంతి



భువనగిరి ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి): స్వాతంత్ర సమరయోధుడు భారతరత్న దేశ మొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ 66వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో,ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతులమీదుగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మౌలానా అబుల్ కలాం,ఆస్వాతంత్ర సమరయోధుడు భారతరత్న దేశ మొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ 66వ వర్ధంతి సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చేతులమీదుగా వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం మౌలానా అబుల్ కలాం ఆజాద్ జైలు జీవితం గడిపారని అన్నారు. అలాగే కాంగ్రెస్ పార్టీ లో సుదీర్ఘ కాలం పని చేసి దేశానికే తొలి విద్య శాఖః మంత్రి గా పని చేసారని అన్నారు.అతడు ఆల్ హిలాల్ పత్రిక ను కూడ స్థాపించాడని అన్నారు.దానితో పాటు మౌలానా ఆజాద్ విశ్వ విద్యాలయాన్ని నెలకొల్పాడని చాలా మంది అక్కడ చదువుకొని మంచి హెూదాలో ఉన్నారని.నేటి యువత కూడా మౌలానా ఆజాద్ అడుగు జాడల్లో నడవాలని మైనారిటీ లకు పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమం లో ఎండీ మజహర్ లయిక్ అహ్మద్,ఎండీ అంజాద్ ఎండీ ఫసి,ఎండీ జలీల్ ఎండీ సమీర్,ఎండీ బురాన్ జలీల్, ఆమెర్ తాంగేళ్లపల్లి రవికుమార్ ఎంపీపీ,నిర్మల,బెంద ప్రమోద్ కుమార్ బెండ శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరు ఆదేశాల మేరకు అధికారులు ముమ్మరంగా తనిఖీలు

చిలుకూరులో అంగన్వాడీ కేంద్రంను పరిశీలిస్తున్న ప్రత్యేక అధికారి, ఎంపిడివో, తహశీల్దార్



చిలుకూరు : ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి): కలెక్టర్ ఆదేశాల మేరకు మండల కేంద్రం చిలుకూరు గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాలను, రేషన్ షాపులను గురువారం మండల ప్రత్యేక అధికారి, జిల్లా మత్స్య సొసైటీ అధికారి రూపెందర్ సింగ్, తహశీల్దారు ధ్రువకుమర్, ఎంపిడివో గిరిబాబులు పరిశీలించారు. ఈ సంధ్బంగా రికార్డులు సక్రమంగా ఉన్నాయా లేదా నిబంధనల మేరకు పని చేస్తున్నారా లేదా అని వారి వద్ద నుండి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆదేశాల అనుగుణంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి షరిఫుద్దీన్, బిల్ కలెక్టర్ ధర్మయ్య, సిబ్బంది, ఉపాధ్యాయులు, అంగన్వాడీ టీచర్లు, డీలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి ఉజ్వల యోజన గ్యాస్‌ల పంపిణీ



మునగాల ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి): మునగాల మండల కేంద్రంలో ప్రధాన మంత్రి ఉజ్వల యోజన ఉచిత గ్యాస్ లోను మండల కేంద్రానికి చెందిన వీరబోయిన శైలజ, వీరబోయిన కవిత , కొమ్మరాజు రమణ లబ్ధిదారులకు మునగాల మండల బిజెపి అధ్యక్షులు భద్రంరాజు కృష్ణ ప్రసాద్ గ్యాస్ స్టవ్ , గ్యాస్ బండలను అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న అనేక రకాల సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని అర్హులైన ప్రతి ఒక్కరికి కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని అని అన్నారు.



## చేనేత ఐక్య వేదిక క్యాలెండర్ ఆవిష్కరణ

నాంపల్లి,ఫిబ్రవరి,22(ప్రజా జ్యోతి):తెలంగాణ చేనేత ఐక్య వేదిక రాష్ట్ర కార్యదర్శి కోట రఘునందన్ చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు. పద్మశాలి చేనేత కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తామని అన్నారు.అనంతరం మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ స్వామి ఆలయంలో దాతల సహకారంతో భక్తులకు నీటి ట్యాంక్ నిర్మించారు. నీటి ట్యాంక్ దేవాలయం చైర్మన్ కోట రఘునందన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు గుర్రం శ్రీరాములు, బిక్షమయ్య, భరతయ్య, వెంకటేశ్వర్లు, గణేష్, సంగెం పరాంధములు,గోలి కృష్ణ,పి రంగయ్య,పిల్లలమర్రి కిరణ్, వెంకటేశ్వర్లు,విజయ్,పాపయ్య,రాజారాములు, నక్క మురళి, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ చెన్నకేషవ దేవస్థానం చైర్మన్ సన్న నర్సింహ యాదవ్

**ఆలయ అభివృద్ధికి కృషి చెయ్యాలి**

**ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి**



భూదాన్ పోచంపల్లి, ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి): దేవాలయం ఆలయ అభివృద్ధికి నూతన పాలకవర్గం కృషి చెయ్యాలి అని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి కోరారు. గురువారం రోజున భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో భూదాన్ పోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని ముక్తపుర్ గ్రామంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ చెన్నకేశవ స్వామి దేవాలయ నూతన పాలకవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్ గా సన్న నర్సింహ యాదవ్ ధర్మకర్తలుగా గోదాసు శ్రీశైలం ముదిరాజ్ కొండవ ఎడుగు శ్రీకాంత్ ఊడుగు శ్రీకాంత్ గౌడ్ బండారు వినోద్ రెడ్డి కూతాటి ప్రభాకర్ గొలనుకొండ మమత శ్రీశైలం బద్దం నరసింహ ఒంటెద్దు శేఖర్ నియమితుల య్యారు. ఈ సందర్భంగా పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశ్వర్లు కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు మర్రి నర్సింహారెడ్డి డీసీసీ ఉపాధ్యక్షుడు సామ మధుసూదన్ రెడ్డి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు పాక మల్లేశం యాదవ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవకుమార్ పిఎసిఎస్ వైస్ చైర్మన్ సామ మోహన్ రెడ్డి రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన జిల్లా కోఆర్డినేటర్ గుణగంటి రమేష్ గౌడ్ పట్టణ ప్రధాన కార్యదర్శి బండారు ప్రకాష్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి తోట శ్రీనివాస్ నార్లకంటి రాంరెడ్డి ఇట్టమోని మహేష్, ఇట్టమోని నరేందర్, సప్పిడి చంద్రశేఖర్ రెడ్డి, సిద్ధగొని మహేష్, కొండమడుగు చంద్రయ్య పోశయ్య తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన సర్వేల్ కబడ్డీ పోటీలు

**కబడ్డీ విజేతలకు బహుమతులు అందజేత**

**రథయాత్రతో ముగిసిన జాతర**

సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 22, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండలం సర్వేల్ గ్రామంలో గత మూడు రోజులుగా జరుగుతున్న రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలు, రామలింగేశ్వర స్వామి జాతర ఉత్సవాలు గురువారం ముగిశాయి. కబడ్డీ పోటీలలో గెలుపొందిన విజేతలకు గురువారం షీల్డ్ ల తో పాటు నగదు బహుమతులను అందజేశారు. మొదటి బహుమతిని చల్లమల్ల యువసేన గెలుపొందగా క్రీడాకారులకు రాష్ట్ర మున్సిపల్ ఛాంబర్స్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు 50 వేల 116 రూపాయల నగదు షీల్డ్ ను అందజేశారు. ద్వితీయ బహుమతిని దుర్గామాత జట్టు గెలుపొందగా కాంగ్రెస్ నాయకుడు ముద్దంగుల నిర్మల నరసింహ 30,116 రూపాయల నగదు షీల్డ్ లలో అందజేశారు. తృతీయ బహుమతిని ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి 20 వేల 116 రూపాయల నగదును, షీల్డ్ ను లక్ష్మీనరసింహస్వామి లారీ అసోసియేషన్ జట్టుకు అందజేశారు. నాలుగో బహుమతిని చౌటుప్పల్ మండల టిడిపి అధ్యక్షుడు ఎండి అను బాయ్ 10 వేల 116 షిల్డ్ ను బల్దేపూర్ జట్టుకు అందజేశారు. రామలింగేశ్వర స్వామి 91వ బ్రహ్మోత్సవాలు గురువారం గ్రామములో రథయాత్ర నిర్వహించి ముగించారు. బ్రహ్మోత్సవాలను, క్రీడా, జాతర ఉత్సవాలను విజయవంతం చేసినందుకు రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షుడు గుత్తా చంద్రశేఖర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



## అక్రమాలకు పాల్పడిన అవంతిపురం గత కార్యదర్శి మదన్‌పై కఠినచర్యలు తీసుకోవాలి -ఎంసీపీఐయు డిమాండ్



మిర్యాలగూడ, ఫిబ్రవరి 22: (ప్రజాజ్యోతి): మిర్యాలగూడ మండలం అవంతీపురం గ్రామపంచాయతీలో రూ.30 లక్షల మేర అవినీతి, అక్రమాలకు పాల్పడిన ప్రజాప్రతి నిధులు, మాజీ గ్రామపంచాయతీ కార్యదర్శి మదన్ మోహన్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ ఎంపీడిఓ, జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏఓలకు గురువారం వినతి పత్రం సమర్పించినట్లు ఏఐకేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వస్కుల మట్టయ్య,ఎఐఎఫ్డిఎస్ రాష్ట్ర కోశాధికారి పోతుగంటి కాశిలు తెలిపారు. ఈ సందర్బంగా మట్టయ్య మాట్లాడుతూ మదన్ మోహన్ కార్యదర్శిగా పని చేసే సమయంలో పంచాయతీ భవనానికి సమీపంలో ఉన్న 4 గుంటల భూమి బంధువుల పేర రాయించి 14లక్షలకు అమ్ముకున్నాడని ఆరోపించారు.

హరితహారం కింద నర్సరీ కోసం ఎకరం ప్రభుత్వ భూమి కేటాయిస్తే సర్పంచ్ డి. వెంకన్న, మదన్ మోహన్ కలిసి అమ్ముకున్నారని, ప్రభుత్వ బధిర పాఠశాల ఆవరణలో మొక్కలు పెంచారని ఆరోపించారు. అప్పటి తహసీల్దార్ రమాదేవి సంతకం ఫోర్జరి చేసి పట్టాలు ఇచ్చారని, తహసీల్దార్ గణేష్ వచ్చిన తర్వాత ఫోర్జరి చేసిన వారిపై కేసులు పెట్టారని తెలిపారు. రికార్డులు మదన్మోహన్ తన వద్దనే ఉంచుకుని ఇప్పటివరకు పంచాయతీ కార్యదర్శికి అప్పగించ లేదన్నారు. ఫిర్యాదు చేయడంతో అధికారులు అతని వద్దకు వెళ్లి తీసుకువచ్చారన్నారు. క్రమశిక్షణ చర్యగా త్రిపురారం మండలానికి బదిలీ చేసిన తర్వాత కూడా ఇంకా అవంతిపురంలో జోక్యం చేసుకుంటున్నాడని అన్నారు. ఇలాంటి అవినీతి పునరావృతం కాకుండ కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంసిపీఐయు జిల్లా కార్యదర్శి వస్కుల సైదమ్మ, జిల్లా కార్యవర్గ సభ్యులు జ్యోతి, డి.మోహన్, ఆశీర్వాదాం, భరత్, ప్రశాంత్ లున్నారు.

## రోడ్లమీద కారు ఆగిందా చలానా కట్టాల్సిందే..

**వాహనదారులకు ట్రాఫిక్ పోలీసుల షాక్**

**కొత్తగా లాక్ సిస్టం వచ్చింది.. ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్**






కోదాడ టౌన్ ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి): నిబంధనలకు విరుద్ధంగా రోడ్లపై వాహనాలు నిలిపిన వాన దారుల పై జరిమానాలు విధించనున్నట్లు ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ అన్నారు గురువారం కోదాడ పట్టణంలో ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించి మాట్లాడారు. వాహనాలను అజాగ్రత్తగా నడిపి ప్రమాదాల బారిన పడవద్దన్నారు. మద్యం సేవించి వాహనం నడిపితే జరిమానా జైలు శిక్షలు తప్పవని హెచ్చరించారు. కూడళ్ల లో ఆటోలు నిలిపి ట్రాఫిక్కు అంతరాయం కలిగించవద్దన్నారు. వాహనాలను పట్టుకునేందుకు కొత్త లాక్ సిస్టం వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ బాల్తు శ్రీనివాస్, లింగరాజు సిబ్బంది పాల్గొన్నారు

## ఎమ్మెల్యే వెంకట రమణ రెడ్డికి ఘన స్వాగతం

చౌటుప్పల్ ఫిబ్రవరి 22 ( ప్రజా జ్యోతి ) విజయ సంకల్ప యాత్రలో భాగంగా చౌటుప్పల్ కు వచ్చిన కామారెడ్డి ఎమ్మెల్యే వెంకట్ రమణ రెడ్డి కి పంతగి ఎంపీటీసీ బోయ



ఇందిరా సంజీవ గురువారం పంతంగి టోల్ గేట్ వద్ద ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బేతవోలులో మెడికల్ క్యాంపు

**చిలుకూరు మండలం బేతవోలులో మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్న డాక్టర్ నవ్య, వైద్య సిబ్బంది**


చిలుకూరు : ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి): మండలంలోని బేతవోలు గ్రామంలోని ప్రజలు జ్వరాలు, నొప్పులతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పలువురు గ్రామస్తులు కలెక్టరుకు పిర్యాదు చేయడంతో గురువారం చిలుకూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ వైద్య పరీక్షలు చేశారు. జ్వరాలు భారిన పడిన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేసి జాగ్రతలు తెలియజేశారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని



అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవ్య, సీహెచ్ఓ వినోద్, హెల్త్ అసిస్టెంట్ శ్రీనివాస్, ఏఎన్ఎమ్ లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## తాళం వేసిన ఇంట్లో చోరి..

**16గ్రాముల బంగారం, నగదు అపహరణ**



మిర్యాలగూడ, ఫిబ్రవరి 22, (ప్రజాజ్యోతి): మిర్యాలగూడ పట్టణంలోని రైల్వే క్వార్టర్స్ లో నివాసం ఉంటున్న రైల్వే ఉద్యోగి సర్పక్ దీపక్ జెడ్డో ఇంట్లో బుధవారం రాత్రి గుర్తు తెలియని దొంగలు ప్రవేశించి 16 గ్రాముల బంగారం, కొంత నగదు అపహరించుకు పోయినట్లు రూరల్ ఎస్సై సతీష్ వర్మ తెలిపారు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.



## సమ్మక్క సారక్క దేవతలను దర్శించుకున్న మాజీ మంత్రి

### రాంరెడ్డి దామోదర్ రెడ్డి ప్రత్యేక పూజలు

పెన్ పహాడ్ మండలం ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని గాజుల మల్కాపురం గ్రామంలో కొనసాగుతున్న సమ్మక్క సారక్క జాతరలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆలయాలు మానసిక ప్రశాంతతను చేకూరుస్తాయని అన్నారు.ప్రజలు భక్తి భావము కలిగి దైవ అనుగ్రహం పొందాలని అన్నారు. దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు, రాష్ట్రస్థాయి కోలాటం భజన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు వేనారెడ్డి, పోతు భాస్కర్ , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తూముల భుజంగరావు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సురేష్ రావు, సూర్యాపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు మామిడి వెంకన్న, దేవాలయ కమిటీ చైర్మన్ నాతాల వెంకటరెడ్డి, మాజీ సర్పంచ్ బండి రామకృష్ణారెడ్డి,ఆర్తి కేశవులు, కుందూరు వెంకటరెడ్డి, బండి సత్యనారాయణ రెడ్డి, బండి మధుసూదన్ రెడ్డి, షేక్ బేగంజాన్, దేవి రెడ్డి మధుసూదన్ రెడ్డి, బెల్లంకొండ శ్రీరాములు గౌడ్ (రచయిత) బండి సుధాకర్ రెడ్డి, వీరస్వామి, మురళి, రామ్ చంద్రు, మాజీ వార్డ్ నెంబర్స్, దేవాలయ కమిటీ మెంబర్స్ గౌరవ సలహాదారులు, స్టీరింగ్ కమిటీ మెంబర్స్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ కృషి

### డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి

సంస్థాన్ నారాయణపురం, ఫిబ్రవరి 22, (ప్రజాజ్యోతి) : గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తున్నదని ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో 8 లక్షల



రూపాయలతో నిర్మించే భూగర్భ మురుగు కాలువల నిర్మాణ పనులకు గురువారం ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలలో మౌలిక వసతులు కల్పించడానికి ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. గ్రామాల అభివృద్ధికి అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బచ్చనగోని గాలయ్య, పంచాయతీ కార్యదర్శి నరేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మండల బాలకృష్ణ, మండల అధ్యక్షుడు ఏపూరి సతీష్, గ్రామ శాఖ అధ్యక్షుడు జెక్కిడి చంద్రారెడ్డి, నాయకులు ఉప్పల లింగస్వామి, ఎండి నయన్ షరీఫ్ ,ఎండి అడ్డు , రతిపల్లి యాదయ్య, జక్కుల యాదయ్య, చిలుకూరి శ్రీను, ఉప్పల రాజయ్య ,ఉప్పల కృష్ణ, ఉప్పల నాగరాజు, నీళ్ల లింగస్వామి ,కదారి యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# యువతి యువకులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

హాలియా,ఫిబ్రవరి22(ప్రజా జ్యోతి): 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు యువతి యువకులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర అధ్యక్షుడు రుద్రాక్షి నరసింహ, రాష్ట్ర నాయకులు షేక్ యాధుల్ల అన్నారు.గురువారం అనుముల మండల పరిధిలోని శ్రీనాథపురం శ్రీకృష్ణ ఫిజికల్ ఎడ్యుకేషన్ కాలేజీలో ఫ్రెండ్స్ యూత్ క్లబ్ పైకా నిడమనూరు ఆధ్వర్యంలో నెహ్రూ యువజన కేంద్రం నల్గొండ వారి సౌజన్యంతో ఓటు హక్కు నమోదు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నరసింహ ముఖ్య అతిథిగా హాజరై ఓటు నమోదుపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఓటు హక్కు నమోదు వివరాలు హెల్ప్ లైన్ మొబైల్ యాప్ ద్వారా పొందవచ్చని చెప్పారు.పోలింగ్ బూత్లో ఓటు హక్కును వినియోగించు కునేటప్పుడు వచ్చే సందేహాలను నివృత్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ యూత్ క్లబ్ అధ్యక్షుడు గొల్లపల్లి అఖిల్, ఉపాధ్యక్షుడు శ్యామ్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, అన్వేష్ హనుమంతు, హరీష్, వేణుమాధవ్, ఉషారాణి, వనిత,రజిత తదితరులు పాల్గొన్నారు.





## ఘనంగా వెంకటేశ్వర స్వామి కళ్యాణం

గరిడేపల్లి ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి): సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలోని స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయంలో స్వామివారి కల్యాణ మహోత్సవాన్ని గురువారం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజామున నుంచే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రతి ఏటా ఫిబ్రవరి నెలలో స్వామివారి కళ్యాణం జరుపుతున్నారు.మాజీ జడ్పీటీసీ పెండెం శ్రీనివాస్గౌడ్ ఆధ్వర్యంలో వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య కార్యక్రమం వైభవంగా సాగింది. వివాహం సందర్భంగా ఎదుర్కొళ్ళు నిర్వహించారు. శ్రీదేవి, భూదేవి విగ్రహాలను, స్వామివారి విగ్రహాలను ఊరేగింపుగా తీసుకెళ్లి ఎదుర్కొళ్ళు కార్యక్రమం నిర్వహించారు.కళ్యాణం అనంతరం దాత ఓరుగంటి సుజాతశ్రీనివాస్ దంపతులు భక్తులకు ప్రసాదాలు పంచారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పెండెం సుజాత, మాజీ ఎంపీపీ పైడిమర్రి రంగనాథ్,ఎడ్ల అంజన్ రెడ్డి,బండ సీతారాంరెడ్డి కానుగు విజయ్,ముచ్చర్ల గోపాల కృష్ణ,ఆలయ అర్చకులు వేదాంతం మోహనకృష్ణ మాచార్యులు, కృష్ణఫణి చార్యులు,సుదర్శన శ్రీనివాసా చార్యులు, ఫణి,రాజన్ ఆచార్లు,భక్తులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆడిట్

నాంపల్లి,ఫిబ్రవరి,22(ప్రజాజ్యోతి):మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆడిట్ తనిఖీ కార్యక్రమం నాంపల్లి మండల కేంద్రంలో అధికారులు నిర్వహించారు. 2021డిసెంబరు నుంచి 2023 మార్చి వరకు ఉపాధి హామీలో పని చేసిన కూలీల వివరాలు ఇంటింటికి తిరిగి తెలుసుకొని డబ్బులు వారి అకౌంట్లో పడ్డాయా లేదా అని తెలుసుకున్నారు. శుక్రవారం గ్రామపంచాయతీ ఆవరణలో గ్రామసభ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉపాధి హామీ కూలీలు హాజరై ఎలాంటి సందేహాలున్న తెలుసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆడిట్ అధికారులు కవిత, కళ్యాణి, నవనీత,శాహిద్, స్థానికులు ఎదుళ్ల రాజు, గాదేపాక దేవేంద్ర మణి, బిక్షమయ్య, యాదయ్య, తదితరులు ఉన్నారు.



## జిల్లా వ్యవసాయ అధికారి ఆకస్మిక తనిఖీ

ఎన్ పహాడ్ మండలం ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి): పెన్పహాడ్ మండల కేంద్రంలో వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ ను జిల్లా వ్యవసాయ అధికారి జి శ్రీధర్ రెడ్డి గురువారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రైతువేదిక పెన్ పహాడ్ నందు ప్రభుత్వం నుంచి వచ్చిన వీడియో కాన్ఫరెన్స్ యూనిట్స్ ను జి శ్రీధర్ రెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి తనిఖీ చేశారు.ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ యూనిట్స్ జిల్లాలోని నాలుగు నియోజకవర్గ పరిధిలో ఒక క్లస్టర్ లో ప్రభుత్వం ఏర్పాటు చేస్తుంది. అందులో భాగంగా కోదాడ నియోజకవర్గంలో కాపుగల్లు క్లస్టర్, సూర్యాపేట నియోజకవర్గానికి పెన్ పహాడ్ క్లస్టర్ తుంగతుర్తి నియోజకవర్గానికి వర్ధమాన్ కోట క్లస్టర్ హుజూర్ నగర్ నియోజకవర్గానికి పాలకీడు గుడి గుండ్ల పాలెం



క్లస్టర్ ఈ వీడియో కాన్ఫరెన్స్ యూనిట్ లను ఫిబ్రవరి 24 తేదీన శనివారం రోజు ట్రైల్ రన్ ఏర్పాటు చేస్తారని తెలిపారు.దీని ద్వారా రైతులకు నేరుగా సలహా సూచనలు శాస్త్రవేత్తల నుండి,ప్రభుత్వ నుండి వచ్చే లబ్ది గురించి క్లస్టర్ పరిధిలో ఉన్న రైతులందరికీ ఈ దూరదృష్టి మాధ్యమం ద్వారా ఉపయోగపడుతుందని తెలిపారు. అదేవిధంగా సూర్యాపేట జిల్లా పరిధిలోని పంట నమోదు కార్యక్రమం ద్వారా వరి పంట 3,81,462 ఎకరాలు పూర్తయిందని తెలిపారు. పిఎం కిసాన్ పథకం ద్వారా ఈ కేవైసీ, ఆధార్ సీడింగ్ యొక్క తనిఖీ చేసి తొందరగా ఈ కేవైసీని పూర్తి చేయవలసిందిగా వ్యవసాయ విస్తరణ అధికారులకు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి కృష్ణ సందీప్ వ్యవసాయ విస్తరణ అధికారులు సంధ్య, మనోజ్, గోపి పాల్గొన్నారు

# ఆసుపత్రి ముందు దుకాణాలను వెంటనే తొలగించాలి

## సామాజిక కార్యకర్త గంధం సైదులు డిమాండ్



మునగాల, ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ముందు కొంతమంది అక్రమంగా హెూటల్స్, హెయిర్ సెలూన్, కూల్ డ్రింక్ షాపులు అలాంటి వర్తక వ్యాపార కేంద్రాలను ఏర్పాటు చేసుకొని రహదారిపై ప్రయాణికులకు పలు రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారని మండల సామాజిక కార్యకర్త గంధం సైదులు అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు కనీసం దారి లేకుండా వాహనాలను నిలుపు చేస్తూ వ్యాపారాలను జరుపుకుంటున్నారని, హాస్పటల్ సిబ్బందిపై, వివిధ ప్రాంతాల నుంచి బస్సు ఎక్కేందుకు వచ్చే ప్రయాణికులతో తరచూ గొడవలకు దిగుతూ ఇబ్బంది కలిగిస్తున్నారని తెలిపారు. దీనివల్ల ప్రయాణికులు రోడ్డుమీద నిలబడాల్సి ఉండడంతో ఆయా సందర్భాలలో ప్రమాదాలకు గురవుతున్నారని ఈ విషయం ప్రభుత్వాసుపత్రికి సంబంధించిన డాక్టర్లు పలుమార్లు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన గాని వర్తక వ్యాపార కేంద్రాలకు సంబంధించిన వ్యక్తులు కనీసం పట్టించుకోకుండా వారి స్వార్ధాలను వారు చూసుకొని ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. అంతేకాకుండా ప్రభుత్వ ఆసుపత్రి ముందు బస్సు షెల్టర్ ఉండడంవల్ల ప్రయాణికుల సౌకర్యార్థం దాతలు కొంతమంది వారు కూర్చునేందుకు సిమెంటు బల్లలు ఏర్పాటు చేశారని వాటిని కూడా అక్కడ ఉన్న వర్తక వ్యాపార కేంద్రాలు ఏర్పాటు చేసిన వారే వాడుకుంటున్నారని అన్నారు. కళాశాలకు వెళ్లే విద్యార్థులు మహిళా ప్రయాణికులు బస్సుల కోసం అక్కడ నిలుచుంటే కొంతమంది పోకిరీలు సిగరెట్లు తాగుతూ వారిపై విసిరేయటం టీ గ్లాసులు తాగి విసిరివేయడం ఉమ్మి వేయడం లేనిపోని మాటలు అనడంతో మానసిక ఇబ్బందులకు గురవుతున్నారని వాపోయారు. ప్రతి ఏటా వేసవిలో చలివేంద్రాలు ఆయా దాతలు ఏర్పాటు చేస్తారని, అట్టి స్థలాలు కూడా లేకుండా ఆక్రమించుకున్నారని, రాత్రి వేళల్లో ఆ వర్తక వ్యాపార కేంద్రాలు మధ్యానికి అడ్డాలుగా మారాయని గుర్తు తెలియని దొంగలు రాత్రి వేళల్లో పార్టీ షాపుల్లో తల దూర్చుకొని వెళ్తుంటారని అన్నారు. ఈ విషయమై పోలీసులు నిఘా ఏర్పాటు చేసి పోకిరిల నుండి మహిళలకు విద్యార్థినిలకు రక్షణ కల్పించాలని, ప్రభుత్వ ఆసుపత్రి ముందు ఉన్న ఆక్రమిత దుకాణ సముదాయాన్ని వెంటనే తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ, కోదాడ డిఎస్పి, మండల తహసిల్దార్, గ్రామ స్పెషల్ ఆఫీసర్ కు వినతి పత్రం ద్వారా కోరారు.


# ఘనంగా కొరివి శివరాం జన్మదిన వేడుకలు



నార్కట్ పల్లి ఫిబ్రవరి 22( ప్రజా జ్యోతి) నకిరేకల్ నియోజకవర్గ యువనాయకులు నార్కట్ పల్లి మండలం ఏపీ లింగోటం గ్రామానికి చెందిన కొరివి శివరాం ( శివుడు)జన్మదిన వేడుకల్లో వేముల వీరేశం పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిగూడెం ఉప సర్పంచ్ వడ్డే భూపాల్ రెడ్డి, దొండ రమేష్, సట్టు సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్ల కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

మోతె ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి): మోతె మండల పరిధిలోని అన్ని గ్రామాల రేషన్ డీలర్లకు నూతనంగా ఏకగ్రీవకమిటీని ఎన్నికున్నారు.. ఎన్నికల్లో భాగంగా నూతన అధ్యక్షుడిగా కొరిపెల్లి విక్రమ్,ఉపద్యక్షుడిగా గుగోలోత్ సీతారాం ఎన్నికయ్యారు.. అనంతరం నూతనంగా ఎన్నిక కాబడిన వీరు సంఘం అభివృద్ధికి కృషి చేస్తామని. ప్రభుత్వ పరంగా రేషన్ డీలర్ల డిమాండ్లను నెరవేర్చుకోవడానికి ఐకమత్యంతో పోరాడతామని ఈ ప్రభుత్వం రేషన్ డీలర్లకు తగిన జీతం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో నూతన కార్యవర్గం కార్యదర్శి జెర్రిపోతుల సంధ్యారాణి, జంపాల నరేష్, కుంట నారాయణ రెడ్డి,బుక్యా మహేందర్, నవిలే రామకోటయ్య, గాంధీ, పావని,పిచ్చయ్య, రాంరెడ్డి,ప్రభాకర్ రావులు పాల్గొన్నారు..



ది.22-02-2024

ది.22-02-2024న మోతె మండలం, చౌకధరల దుకాణ డీలర్ల నూతన కార్యవర్గం ఈ రోజు ఎన్నుకొనుట జరిగినది. అధ్యక్షుడిగా కొరిపెల్లి విక్రమ్ ను, కుంట నారాయణ రెడ్డి మోతె డీలరు సూచించగా మిగతా గ్రామ డీలర్లు ఏకగ్రీవంగా ఎన్నుకొనుట జరిగింది.

కార్యవర్గం :

1) అధ్యక్షులు - కొరిపెల్లి విక్రమ్
2) ఉపాధ్యక్షులు - గుగులోతు సీతారాములు
3) కార్యదర్శి - జెర్రిపోతుల సంధ్యారాణి
4) ఉప-కార్యదర్శి - జంపాల నరేష్
5) కోశాధికారి - కుంట నారాయణ రెడ్డి


కార్యవర్గ సభ్యులు

1. భూక్యా మహేందర్
2. పసుపులేటి గాంధీ
3. చిట్యాల పావణి
4. కొండ పిచ్చయ్య
5. సరపాని రాంరెడ్డి

గౌరవ అధ్యక్షులుగా

1)కారంశెట్టి ప్రభాకర్ రావు.
2) నవిలే రామకోటయ్య.







# పరీక్షా కేంద్రాలను పరిశీలించిన ప్రత్యేక అధికారి

గరిడేపల్లి ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి): వచ్చే నెలలో జరగనున్న 10వ తరగతి పరీక్షల నిర్వహణకు మండల కేంద్రమైన గరిడేపల్లిలో పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశారు. గురువారం ఎంపీడీఓ వనజతో కలిసి ప్రత్యేక అధికారి శ్యాంసుందర్ప్రసాద్ పరిశీలించారు. పరీక్షా కేంద్రాలలో అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలతో పాటు గరిడేపల్లిలోని కస్తూర్బా పాఠశాలను పరీక్షలకు సిద్ధం చేయాలని కోరారు. పాఠశాల పరిసర ప్రాంతాలను ఆయన పరిశీలించారు. అనంతరం గరిడేపల్లిలోని నర్సరీని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి ఛత్రునాయక్,కస్తూర్బా పాఠశాల అధికారిణి శైలజ, ఏపీఓ సురేష్,పంచాయతీ అధికారి పోలె సురేష్, ఫీల్డ్ అసిస్టెంట్ మేకపోతుల సరిత తదితరులు పాల్గొన్నారు.





# పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## డాక్టర్ లక్ష్మీ ప్రసన్న

అనంతగిరి ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి): పోలియో రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డాక్టర్ లక్ష్మీప్రసన్న అన్నారు. త్రిపురవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆరోగ్య కార్యకర్తలకు అంగన్వాడీ టీచర్లకు ఆశా కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించి మాట్లాడారు. ఆ రోజు పుట్టిన బిడ్డ నుండి ఐదు సంవత్సరాల లోపు చిన్నారులు ప్రతి ఒక్కరూ పోలియో చుక్కలు వేసుకోవాలని కోరారు. ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన సెంటర్లలో పోలియో చుక్కలు వేస్తారని, 4,5 తారీకులలో ఇంటింటి కార్యక్రమం ఉంటుందని తెలిపారు.మార్చి 3 న జరిగే పల్స్ పోలియో నిర్వహణకు మండల స్థాయి అధికారుల సహకారంతో పల్స్ పోలియో విజయవంతం చేయాలని కోరారు.పోలియో చుక్కల కార్యక్రమానికి స్పెషల్ ఆఫీసర్ల, గ్రామ కార్యదర్శుల,ఐసిడిఎస్ అంగన్వాడీ సిబ్బంది తో సమన్వయం సహకారం చాలా ముఖ్యమైందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పల్లె దవాఖాన వైద్యాధికారులు హరినాథ్ ,ఆరోగ్య విస్తరణ అధికారి సురేందర్,హెల్త్ అసిస్టెంట్ కృష్ణమూర్తి, ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు,ఆస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కోదాడ పట్టణంలో వాణిశ్రీ హాస్పటల్ ప్రారంభం

కోదాడ రూరల్ ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి ) మేము సైతం ప్రతినిధి కోదాడ ఫిబ్రవరి 22. కోదాడ పట్టణంలోని కళ్యాణ చక్రవర్తి లాడ్జి పక్కన వాణిశ్రీ హాస్పిటల్ ప్రారంభోత్సవం జరిగింది. డాక్టర్ జాస్తి. సుబ్బారావు ముఖ్యఅతిథిగా పాల్గొని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. వారు మాట్లాడుతూ, పట్టణ ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలి అని ప్రముఖ వైద్యులు డాక్టర్



సుబ్బారావు అన్నారు. పేదలకు తక్కువ ఖర్చులో నాణ్యమైన వైద్యం అందించాలని ఆయన కోరారు. పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ,పేషెంట్లు హాస్పటల్ అంటే భయం లేకుండా ఉండేటట్టు సేవలు అందించాలని అన్నారు. ఈ సందర్భంగా వాణిశ్రీ ఆసుపత్రి డాక్టర్ ఎస్ మహేష్ ని అభినందించారు. అనంతరం డాక్టర్ సుబ్బారావుని ఆసుపత్రి యాజమాన్యం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రమోహన్, డాక్టర్ రాజేష్, డాక్టర్ యశ్వంత్ కుమార్, కుటుంబ సభ్యులు నాగమల్లేశ్వరరావు, వాణిశ్రీ, లహరి, మధు, మణి , బంధుమిత్రులు, స్నేహితులు పాల్గొన్నారు.